batukammanews.com
TEL/2019/78873

బతుకమ్మ

తాజా వార్తల సద్దిమూట

18 నవంబర్ 2026
బుధవారం

ఎంఎస్ఎఫ్ నిజామాబాద్ నగర అధ్యక్షులుగా అంతడ్పుల సురేష్

మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ నిజామాబాద్ నగర అధ్యక్షులుగా అంతడుపుల సురేష్ మాదిగ నియమితులయ్యారు. మంగళవారం ఎంఎస్ఎఫ్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిజామాబాద్ నగర ఎంఎస్ ఎఫ్ కమిటీని నియమించారు.

– నిజామాబాద్ సిటీ, బతుకమ్మ



2 లో

నిజామాబాద్ డివిజన్ లో 1104 యూనియన్ ఎన్నికలు ఈ నెల 18న జరగనుండడంతో పోటీలో దిగే అభ్యర్థుల ప్రచారంతో కోలాహలం మొదలైంది. జిల్లా కేంద్రం కావడంతో కార్యవర్గంలో స్థానం కోసం ఉవ్విళ్ళూరుతున్నారు. రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా, కార్మికుల శ్రేయస్సే ముఖ్యంగా ట్రేడ్ యూనియన్ గా 1104 అవతరించింది. రెండేళ్ళ కాలపరిమితికి గాను జరిగే ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రస్తుతం ఉన్న కార్యవర్గం లోని వారితో పాటు నూతనోత్సాహులు సైతం సమాయత్తం అవుతున్నారు.

– జగిత్యాల బ్యూరో



భజన పరులకా.. పనిమంతులకా..?

2

సందిగ్ధంలో ఆశావాహులు

1104 యూనియన్ ఎన్నికల కోలాహలం

పోటీదారుల్లోంచి ఒకరు విభజనలో డిచ్ పల్లికి..?

భజనపరులకా

విధులకు డుమ్మా కొడుతూ యూనియన్ నాయకుల చుట్టూ ప్రదక్షిణలు చేసే వారికి పదవులు కట్టబెట్టనున్నారనే ప్రచారం జరుగుతోంది. పొద్దస్తమానం నాయకుల జపం చేస్తూ, భజన కొనసాగించే వారిని, ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఈ సారి ప్రకటిస్తే సంఘ సభ్యుల నుంచి వ్యతిరేక పవనాలు వీచే అవకాశాలు ఉన్నాయనే చర్చ కాంపౌండ్ లో వినిపిస్తోంది.క్రమశిక్షణ గల యూనియన్ క్రమం తప్పదనే నమ్మకం సంఘ సభ్యులలో ఇమిడికృతమై ఉంది.

పనిమంతులకా

ప్రస్తుత కార్యవర్గంలోని వారికి, భజనపరులకు అవకాశం ఇవ్వకుండా పనిచేసే వారికి నాయకత్వ బాధ్యతలను అప్పగించాలనే అభిప్రాయాలు సంఘ సభ్యుల నుంచి వినిపిస్తున్నాయి. స్వలాభం కోసం జపం చేసే వారిని పక్కన పెట్టి, తమ విధులు నిర్వహించుకుంటూ యూనియన్ కోసం పని చేసే వారిని గుర్తించాలనే నినాదం జోరందుకుంది.

కొండగట్టు చందనోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం

గవర్నర్‌కు ఆహ్వాన పత్రిక అందజేసిన చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు


2 లో

ఈ నెల 15 నుంచి 20వ తేదీ వరకు నిర్వహిస్తున్న జగిత్యాల జిల్లా మల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానంలో 60 ఏళ్లకోసారి జరిగే చందనోత్సవం, మహాసంప్రోక్షణ, నిజరూప దర్శన మహోత్సవాలకు హాజరుకావాల్సిందిగా రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లాను ఆహ్వానించారు.

– జగిత్యాల, బతుకమ్మ

కుల్గాంలో భద్రతా బలగాల ఆపరేషన్ సక్సెస్

ఇద్దరు ఎల్ఈటి ఉగ్రవాదులు హతం!

జమ్ము కాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో ఉగ్రవాదుల ఏరివేత చర్యల్లో భద్రతా దళాలు కీలక విజయం సాధించాయి. సోమ వారం ఉదయం భద్రతా బలగాలు, ఉగ్రవాదుల మధ్య జరిగిన ఘోకర ఎదురుకాల్పుల్లో ఇద్దరు ముష్కరులు హతమయ్యారు. మృతుల్లో నిషేధిత ఉగ్రవాద సంస్థ 'లష్కరే తోయిబా' (ఎల్ఈటి)కు చెందిన మోస్ట్ వాంటెడ్ ఉగ్రవాది లతీఫ్ భట్ ఉన్నట్లు అధికారులు ధృవీకరించారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ


2 లో

మావోయిస్టుల డంప్‌లో 280 బీజీఎల్ షెల్స్ స్వాధీనం!

లొంగిపోయిన వారి సమాచారంతో తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దు అడవుల్లో మూడు డంపులు గుర్తింపు..!

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీసులు భారీగా మావోయిస్టు ఆయుధ సామగ్రిని స్వాధీనం చేసుకు న్నారు. లొంగిపోయిన మావోయిస్టులు అందించిన విశ్వసనీయ సమాచారంతో నవంబర్ 16న చర్ల పోలీసులు,

– భద్రాది కొత్తగూడెం, బతుకమ్మ


2 లో

ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్‌తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ

సమ్మక్క సాగర్ బ్యారేజీకి నిరభ్యంతర పత్రం జారీ చేయాలని విజ్ఞప్తి

ములుగు జిల్లా తుపాకులగూడెం వద్ద గోదావరి నదిపై బహుళ ప్రయోజనాల సమ్మక్క సాగర్ బ్యారేజీ పూర్తి చేయడానికి వెంటనే నిరభ్యంతర పత్రం జారీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయికి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి రాయ్‌పూర్‌లో ఛత్తీస్‌గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయితో సమావేశమయ్యారు.

– వెబ్ డెస్క్, బతుకమ్మ


2 లో

ఎంఎస్ఎఫ్ నిజామాబాద్ నగర అధ్యక్షులుగా అంతడ్పుల సురేష్



అధ్యక్షు లుగా సురేష్, ఉపాధ్యక్షు లు గడేకర్ ప్రదీప్ మాదిగ, ప్రకాష్ మాదిగ ఓంకార్ మాదిగ, రాము మాదిగ, నితిన్ మాదిగ, ఇందుర్ భోజందర్ మాదిగ, కుమార్ మాదిగ, ఓంకార్ మాదిగలను నియమించారు.

మహనీయుల కలలు నెరవేర్చడానికి మాదిగ విద్యార్థులు సిద్ధం కావాలి

దేశంలో శతాబ్దాల తరబడి కొనసాగుతున్న కుల పరమైన అవమానాలు, అంటరానితనం, అణచివేత, అసమానతలు, వివక్షత మొదలగు రుగ్మతలు తొలగిపోయి నూతన సమాజం నిర్మాణం జరిగే విధంగా సామాజిక పరివర్తన జరగడం విద్యార్థులతోనే సాధ్యమవుతుందని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ ఉమ్మడి నిజామాబాదు జిల్లా ఇంచార్జి భైరపోగు శివకుమార్ మాదిగ అన్నారు. నిజామాబాద్ జిల్లా టౌన్ లో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఎంఎస్ఎఫ్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులు టౌన్ ప్రెసిడెంట్ మహేష్ మాదిగ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు అర్బన్ నియోజకవర్గ ఇంచార్జి సర్రికెలా పోశెట్టి మాదిగ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా భైరపోగు శివకుమార్ మాదిగ మాట్లాడుతూ " కుల వివక్షత రూపాలు మార్చుకొని దళితులను, పీడితులను తీవ్రంగా హింసిస్తుందని అన్నారు. కుల రహిత భారత నిర్మాణాన్ని డా.అంబేద్కర్ కాంక్షించడని , ఆ బాటలోనే మంద కృష్ణ మాదిగ సామాజిక ఉద్యమాన్ని నడిపిస్తున్నారని, ఈ ఉద్యమంలో దళితులు మరియు పీడిత కులాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. అదే విధంగా మాదిగ కులంలో అక్షరాస్యత రేటు పెరిగే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులను చైతన్యం చేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్ సాధించిన ఎస్సీ వర్గీకరణ చట్టం ద్వారా అందుతున్న 9 శాతం రిజర్వేషన్లను అందిపుచ్చుకొని విద్యా ఉద్యోగాల్లో రాణించాలని కోరారు.
బుద్ధుడు నుండి మొదలుకొని నేటి మంద కృష్ణ మాదిగ వరకు మనుషులు సాగించిన పోరాట బాటలో ప్రతి ఒక్కరు నడవాలని అందుకోసం ఎంఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల్లో విద్యార్థులు చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేకల రాజేందర్ మాదిగ, కొమ్ము రాహుల్ మాదిగ తదితరులున్నారు.

భజన పరులకా... పనిమంతులకా..?

విభజనలో ఒకరు డిచ్ పల్లికి

కీలకమైన పోస్ట్ కోసం నాయకుడు ప్రతిపాదిస్తున్న ఒకరు విభజనలో భాగంగా డిచ్ పల్లి డివిజన్ కు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. జాబితా ఇటీవలే జారీ కావడంతో దీనినే పోటీదారులతో పాటు, విమర్శకులు ప్రచారాస్త్రంగా వాడుతున్నారు. ఎన్నికలలో ప్రముఖ స్థానం కోసం నాయకునికి తాను ముఖ్యుడినని చెప్పుకొని తిరిగే ఆ ఉద్యోగికి విభజన జాబితా కొరకరాని కొయ్యల మారింది.

నేడు ఎన్నికలు

రెండేళ్ల కాలపరిమితికి గాను నిర్వహించాల్సిన ఎన్నికలు ఒకరి పదోన్నతి కోసం వేచి చూడడంతో ఏడాది పొడగింపు జరిగింది. 18న బుధవారం జరిగే ఎన్నికలకు ముందుగా యూనియన్ సర్వసభ్య సమావేశం నిర్వహిస్తుంది. అనంతరం ఎన్నికల ప్రక్రియ కోసం నామినేషన్లు స్వీకరిస్తారు. ఏకగ్రీవం కోసం భజనపరుల పేర్లను నాయకులు ప్రతిపాదించకుండా, ఎన్నికలను నిర్వహిస్తేనే బలబలాలు తెలిసి వస్తాయనే ప్రతిపాదనలు సంఘ సభ్యులు వినిపిస్తున్నారు.

ఛత్తీస్‌గఢ్ సీఎం విష్ణుదేవ్ తో సీఎం రేవంత్ రెడ్డి భేటీ



ఈ సందర్భంగా సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు సంబం ధించిన వివరాలను తెలియజేసి ఎన్ వోసీ జారీ చేయా లని కోరారు. ఎల్‌నినో ప్రభావం, వర్షాభావ పరిస్థి తుల నేపథ్యంలో తెలంగాణలో నీటి అవసరాలు పెరిగే అవకా శం ఉందని ముఖ్యమంత్రి సమగ్రంగా వివరిం చారు. సమ్మక్క సాగర్ బ్యారేజీలో నీటిని నిల్వ చేసుకునేం దుకు అనుమతి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టుకు సంబం ధించిన మిగిలిన అనుమతులకూ సహకరించాలని కోరా రు. తాలుత కాంతనపల్లి వద్ద ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు వల్ల ఆ ప్రాంతంలో 11,408 ఎకరాల భూమి ముం పునకు గురయ్యే అవకాశం ఉందని అంచనా వేశా రు. తద్వారా 17 ఆదివాసీ గ్రామాల ముంపుతో పాటు భద్ర త, మౌలిక సదుపాయాలపై కూడా ప్రభావం పడు తుం దని గుర్తించారు. దీంతో ముంపు ప్రాంతాన్ని తగ్గిం చేం దుకు బ్యారేజీ నిర్మాణ ప్రదేశాన్ని తుపాకులగూడెంకు మా ర్చారు. ప్రాజెక్టు అధ్యయనం కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం కోరిన మేరకు రూ. 9.883 కోట్లను తెలం గాణ ప్రభుత్వం ఏప్రిల్‌లోనే చెల్లించింది. ఐఐటీ ఖరగ్‌పూర్ తన నివేదికను జూలై 30న ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వానికి సమ ర్పించింది. తుపాకులగూడెం వద్ద చేపట్టడం వల్ల ఛత్తీస్ గఢ్‌లో సుమారు 33 ఎకరాలు ముంపునకు గురవు తా యని ఐఐటీ ఖరగ్‌పూర్ అధ్యయనంతో తేలిందని, భారీ వరదల సమయంలో కూడా ప్రభావిత ప్రాంతం వంద ఎకరాలకు మించదన్నారు. ములుగు జిల్లా తుపా కులగూడెం వద్ద సమ్మక్క సాగర్ బ్యారేజీ నిర్మాణం పూర్త యిందని, బ్యారేజీ పూర్తిస్థాయి నీటిమట్టం +83 మీటర్ల వద్ద దీని నిల్వ సామర్థ్యం 6.94 టీఎంసీలు అన్ని కరువు ప్రభావిత, వెనుకబడిన, గిరిజన ప్రాంతాల సాగు, అవసరాలకు గోదావరి జలాలను విని యోగించాలనేది ఈ ప్రాజెక్టు లక్ష్యమన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భూసేకరణ, పరి హారం, పునరావాసానికి అవసరమైన నిధులను నిబం ధనల ప్రకారం చెల్లించేందుకు తెలంగాణ ప్రభుత్వం సి ద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రాజెక్టు నిర్మా ణం పూర్తయిన నేపథ్యంలో ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఎన్ఓసీని త్వరగా జారీ చేయాలని కోరారు. మిగిలిన అనుమతుల ప్రక్రియను కూడా వేగవంతం చేయాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

కొండగట్టు చందనోత్సవానికి గవర్నర్‌కు ఆహ్వానం



చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, రెవెన్యూ, దేవాదాయ శాఖల ప్రధాన కార్యదర్శి శైలజా రామయ్యర్, దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ ఎం. హనుమంతరావు తదితరులు మంగళవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా కొండగట్టు క్షేత్ర పురాణం, ఆలయ ఆవిర్భావం, స్థలపురాణం, ఆధ్యాత్మిక విశిష్టత, చారిత్రక ప్రాశస్త్యాన్ని గవర్నర్‌కు వారు వివరించారు. 60 ఏళ్లకోసారి నిర్వహించే ఈ విశిష్ట ఆధ్యాత్మిక ఉత్సవాల ప్రాధాన్యతను తెలియజేస్తూ, మహోత్సవాల్లో పాల్గొనాల్సిందిగా గవర్నర్‌ను ఆహ్వానించారు. అంతకుముందు మహిళా భద్రత, షీ టీమ్స్, భరోసా విభాగాల డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (డీజీపీ) డాక్టర్ సౌమ్య మిశ్రా గవర్నర్ ను లోక్ భవన్ లో కలిశారు . రాష్ట్రంలో మహిళల భద్రత కు తీసుకుంటున్న చర్యలను వివరించారు.

పేదలను ఆదుకునేందుకే ప్రభుత్వ పథకాలు



పిట్లం,బతుకమ్మ : పేద ప్రజలను ఉద్దేశించి ప్రవేశపట్టిన పథకాలు వారికి అందే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని పిట్లం మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అనిత.ఉప సర్పంచ్ శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పాటు ఇందిరమ్మ చేయుత పతకాలను ఈరోజు వారి చేతుల మీదుగా గ్రామంలో 46 మందికి అందించారు. ఇప్పుడున్న ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసమే పెద్దపీట వేస్తుందని వారు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో సైతం పేద బడుగు బలహీన వర్గాలను ఆదుకునే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ భాస్కర్.వార్డు మెంబర్లు, లబ్ధిదారులతోపాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మావోయిస్టుల డంప్‌లో 280 బీజీఎల్ షెల్స్ స్వాధీనం!



స్పెషల్ పార్టీ సిబ్బంది, బాంబ్ డిస్పోజల్ బృందం కలిసి తెలంగాణ–ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని పూజారి కాంకేర్ గ్రామ సమీప అటవీ ప్రాంతంలో గాలింపు చేపట్టారు. ఈ తనిఖీల్లో సీపీఐ మావోయిస్టు పార్టీ బెటాలియన్‌కు చెందిన మూడు రహస్య డంపులను గుర్తించారు. వాటిలో సింథటిక్ వాటర్ ట్యాంక్ డ్రమ్ములో దాచిన మొత్తం 280 బీజీఎల్ షెల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.

2025లో దాచిన ఆయుధ సామగ్రి

2025 ప్రారంభంలో పీఎల్ జీఏ బెటాలియన్ వికేంద్రీకరణ సమయంలో మొదటి కంపెనీకి చెందిన ఈ షెల్స్‌ను భవిష్యత్తు అవసరాల కోసం అడవిలో దాచిపెట్టినట్లు పోలీసులు గుర్తించారు. మావోయిస్టు కార్యకలాపాలు తిరిగి పుంజుకున్నప్పుడు వీటిని ఉపయోగించాలనే ఉద్దేశంతో డంపులు ఏర్పాటు చేసినట్లు పోలీసుల ప్రకటనలో పేర్కొన్నారు.

లొంగుబాట్లతో వెలుగులోకి రహస్య డంపులు

తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న సరెండర్, పునరావాస విధానంతో లొంగిపోయిన మావోయిస్టులకు నగదు రివార్డులు, ఇంటి స్థలం, వ్యవసాయ భూమి, స్వయం ఉపాధి రుణాలు, ఆరోగ్య కార్డులు, నైపుణ్య శిక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ సదుపాయాలతో జనజీవన స్రవంతిలోకి వచ్చిన వారు పార్టీ రహస్య డంపుల సమాచారాన్ని పోలీసులకు అందిస్తున్నారని వెల్లడించారు.ఇంకా అజ్ఞాతంలో ఉన్న ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతితో పాటు మిగిలిన మావోయిస్టులు కూడా జనజీవన స్రవంతిలోకి వచ్చి తెలంగాణ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పోలీస్ శాఖ పిలుపునిచ్చింది.

విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గోమాతలకు పూజలు



ఇందూర్, బతుకమ్మ : గోపాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఖిల్లా రఘునాథ ఆలయ గోశాలలో, గాయిత్రి నగర్ గోశాలలో, చిన్నపూర్ శ్రీరామధుత గోకుల్ గోశాలలల్లో గోమాతలకు ఘనంగా పూజించారు. గోపాష్టమి పర్వదినం రోజే గోపాలకృష్ణుడు గోవులకు మెపడానికి అడివికి వెళ్లిన పవిత్రదినమని, ఎవరైతే గోవులను దర్శించుకుని దాన వితరణ లేదా పచ్చ గడ్డి విత్తరణ చేసి పూజ చేసి గోవులు వేయడానికి వెళ్తే వాటితో పది అడుగులు వేస్తే విశ్వమాత గోమాత, శ్రీకృష్ణ పరమాత్ముడి సంపూర్ణ అనుగ్రహం గోపాష్టమి పూర్తి అనుగ్రహం దొరుకుతుందన్నారు. గోమాత విశ్వమంతాటికి తల్లి వేదవచనం అని గోమాత విశిష్టత గురించి వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు దినేష్ ఠాకూర్, దేశీ గోవాంశ రక్షణ సంవర్ధన సమితి ఇందూర్ విభాగ్ ప్రముఖ్ దాత్రిక రమేష్, జిల్లా సేవా ప్రముఖ్ రాంప్రసాద్ చటర్జీ, విహెచ్ పి నగర కార్యదర్శి బాసోల్లా నీకేష్, నగర బజరంగ్‌ళ్ సురక్ష ప్రముఖ్ ఎండల సాయి, విహెచ్ పి నగర సహకార్యదర్శి సతీష్, ఖిల్లా రఘునాథ ఆలయ కోశాధికారి వాసు, మాజీ కార్పొరేటర్ వెల్దింగ్ నారాయణ, సాయి కుమార్, శ్రవణ్, సాయ్యారెమ్, గోభక్తులు మాతృమూర్తులు పాల్గొన్నారు.

కుల్గాంలో భద్రతా బలగాల ఆపరేషన్ సక్సెస్

గత వారం స్థానిక సీఆర్‌పీఎఫ్ పోస్టుపై జరిగిన దాడి వెనుక ఉన్న ఉగ్రవాదులు ఈ ప్రాంతంలోనే తలదాచుకున్నట్లు జమ్మూ కాశ్మీర్ పోలీసులకు నిఘా వర్గాల ద్వారా పక్కా సమాచారం అందింది. దీంతో అప్రమత్తమైన భద్రతా దళాలు ఆదివారం నుంచే ఆ ప్రాంతాన్ని చుట్టుముట్టి ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ క్రమంలో తనిఖీలు నిర్వహిస్తున్న బలగాలపై ఉగ్రవాదులు కాల్పులకు తెగబడటంతో, జవాన్లు జరిపిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు ఉగ్రవాదులు నేలకొరిగారు. ఘటనా స్థలంలో ఇంకా ఎవరైనా ఉగ్రవాదులు నక్కి ఉన్నారేమోనన్న అనుమానంతో బలగాలు కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నాయి. హతమైన రెండో ఉగ్రవాది ఎవరనే దానిపై అధికారులు ఆరా తీస్తున్నారు.

మోసాలను అరికట్టడానికి వినియోగదారులు చైతన్యం ఒక్కటే సరైన ఆయుధం

23 నుండి 29 వరకు చైతన్య యాత్రలు

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మారుతున్న కాలానికి అనుగుణంగా బహిరంగ మార్కెట్లలో పెరిగిపోతున్న మోసాలను అరికట్టడానికి వినియోగదారులు చైతన్యం ఒక్కటే సరైన ఆయుధమని సిపిఐ జూనియర్ సీనియర్ ప్రధాన కార్యదర్శి సాం బరాజు చక్రపాణి అన్నారు. మంగళవారం నిజా మాబాద్ లో ఇందూర్ వినియోగదారుల ప్రతి నిధు ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి అతి ధిగా సి.సి.ఐ జాతీయ సీనియర్ ప్రధాన కార్యదర్శి సాంబరాజు చక్రపాణి హాజరయ్యారు. వినియో గదారుల సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడు పెండో ట అనిల్ కుమార్, మండలి నిజామాబాద్ జోనల్ కమిటీ కన్వీనర్ సందు ప్రవీణ్, వినియో గదారుల ట్రస్ట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వి.యస్. వర్మ తదితరులు ప్రతిని ధుల సమావేశంలో అధ్యక్షత వహించారు. చైత న్యానికి ప్రారంభం మహిళల ద్వారానే సాధ్యమ వుతుందని కాబట్టి ఉమ్మడి నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా, చదువుకున్న అమ్మా యిల ద్వారా కాలేజీ స్థాయిలలో చైతన్య కార్యక్ర మాలను ము మ్మరం చేయనున్నట్లు సాంబరాజు చక్రపాణి తెలి పారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా లకు సంబం ధించిన రాష్ట్ర జిల్లా ప్రతినిధుల తీర్మా ణం మేరకు ఈనెల నవంబర్ 23 నుంచి 29 వరకు "వినియోగదారుల హక్కులు మహిళా చైత న్యం" అంశంపై చైతన్య కార్యక్రమాలను చేపడు తున్నట్లు ప్రకటించారు. వినియోగదారుల రక్షణ చట్టం 2019, లీగల్ మెట్రాలజీ రూల్స్ 2011, జీవోటీ యాక్ట్, సేల్స్ గూడ్స్ యాక్ట్, ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ రూల్స్ 2020 లపై వివిధ వ్యాపార వర్గాలకు కూడా చైతన్యం కలిగించ నున్నట్లు వినియోగదారుల ప్రతినిధులు తెలిపారు. రసీదు లేని జీరో వ్యాపారం వల్ల వినియోగ హక్కు ల పరిరక్షణ సాధ్యం కాదు కాబట్టి, జిఎస్టి యాక్ట్ నిబంధనల గురించి విస్తృత ప్రచారం చేయ నున్నట్లు నిజామాబాద్ జోనల్ కన్వీనర్ సందు ప్రవీణ్ తెలిపారు.తెలంగాణా రాష్ట్ర



వ్యాప్తంగా ముఖ్యంగా ఆహార కల్తీ సమస్యలు విజృంభిస్తున్న తరుణంలో వినియోగదారుల ప్రతినిధులు కలిసి టెస్ట్ చెక్ లు నిర్వహించాలని ఈ సందర్భంగా డి మాండ్ చేశారు. బంగారు వెండి ఆభరణాల్లో సాంకేతికపరంగా మోసాలు అరికట్టలేని పరిస్థితి పై చైతన్య కార్యక్రమాల అవశ్యకత ఉన్నందున బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ క్రియాశీలక పాత్ర వహించాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఇప్పటి వరకే తెలం గాణ రాష్ట్రంలోనే వివిధ వినియోగదారుల కమిషన్లలో పిర్యాదులను దాఖలు చేసినట్లు ఆయన తెలిపారు.

ఇందిరమ్మ టవర్స్‌కు విశేష స్పందన

అర్హత కలిగిన వారు డిసెంబర్ 5వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలి

కలెక్టర్ ఇలా త్రిపాఠి

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : నిజామాబాద్ నగరంలోని నాగారం ప్రాంతం ఆర్‌జీకే కాలనీలో తెలంగాణ హౌసింగ్ బోర్డు ఆధ్వ ర్యంలో నిర్మించను న్న ఇందిరమ్మ టవర్స్ లో ఫ్లాట్ల కేటాయింపు కోసం ప్రభుత్వం చేపట్టిన దరఖాస్తుల స్వీకరణకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని కలెక్టర్ ఇలా త్రిపాఠి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిజామాబాద్ నగర పాలక సంస్థ పరిధిలో నివసిస్తున్న అర్హులైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు అందుబాటు ధరలో సొంత ఇంటిని కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని గుర్తు చేశారు. నిజామాబాద్ నగరంలోని ఆర్‌జీకే కాలనీలో 480 ఫ్లాట్ల కేటాయిం పునకు అర్హులైన వారి నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. ప్రతి ఫ్లాట్ రిజిస్ట్రేషన్ విస్తీర్ణం 512 చదరపు అడుగులు కాగా, ఒక్కో ఫ్లాట్‌పై ప్రభుత్వం రూ. 5 లక్షల సబ్సిడీ అందిస్తుందని తెలిపారు. ప్రభుత్వ సబ్సిడీ మినహాయించి లబ్ధిదారు డి వాటాగా తాత్కాలికంగా రూ. 3.50 లక్షలు నిర్ణయించబడిం దని, ఫ్లాట్ల నిర్మాణానికి అవసరమైన స్థలం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు.అర్హత కలిగిన దరఖాస్తు దారులను ముందుగా ఐడీ వెరిఫికేషన్ ద్వారా గుర్తించి, అనం తరం లాటరీ విధానంలో ఫ్లాట్ల కేటాయింపు చేపడతామని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో సొంత ఇల్లు లేదా ప్లాట్ లేని వారు, కుటుంబ వార్షిక ఆదాయం రూ. 6 లక్షలకు మించని వారు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని పేర్కొన్నారు. ఒక కుటుంబం నుంచి ఒకే దరఖాస్తుకు అవకాశం ఉంటుందని తెలిపారు.



ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని అర్హులైన నిజామాబాద్ నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. డిసెంబర్ 5వ తేదీ లోపు మీ సేవా కేంద్రాల ద్వారా లేదా అధికారిక మీ సేవా వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు.

జీర్ణకోశ శస్త్రచికిత్సలో సరికొత్త శకం

యశోధలో రోబోటిక్, మినిమిల్లీ ఇన్వేసివ్ సర్జరీలు

సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ లాప్రోస్కోపిక్ , రోబోటిక్ సర్జన్ డా. సుధీర్ మూడద్ల

నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : మనిషిలోని జీర్ణసంబంధిత సమస్యలకు సికింద్రాబాద్ యశోధ ఆసుపత్రిలో శస్త్రచికిత్సలకు సరికొత్త శకం ప్రారం భమైందని లాప్రోస్కోపిక్ , రోబోటిక్ సర్జన్ డా. సుధీర్ మూడద్ల అన్నారు. మంగళవారం నగ రంలోని యశోధ మెడికల్ సెంటర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డా.సుధీర్ మాట్లా డుతూ ఆహారనాళం, కడుపు, కాలేయం, పిత్తాశ యం, క్లోమగ్రంథి, చిన్నపేగు, పెద్దపేగు పురీషనా ళానికి సంబంధించిన అనేక వ్యాధులకు అధునా తన లాపరోస్కోపిక్,రోబోటిక్ శస్త్రచికిత్సలు విజయ వంతంగా ఉపయోగించ బడుతున్నాయ న్నారు. ఆధునిక వైద్యరంగంలో లాపరోస్కోపిక్, రోబోటిక్ మినిమల్లీ ఇన్వేసివ్ శస్త్రచికిత్సా విధానాల్లో వస్తున్న సాంకేతిక అభివృద్ధి వైద్య చికిత్సలో సరికొత్త మా ర్పులకు నాంది పలుకుతోంది. ఈ ఆధునిక విధానాలు జీర్ణకోశ సంబంధిత వ్యాధుల చికిత్సలో మరింత ఖచ్చితత్వం, మెరుగైన దృశ్య స్పష్టత, మెరుగైన శస్త్రచికిత్స ఫలితాలను అందించేందుకు దోహదపడుతున్నాయి. హై-డెఫినిషన్ 3డి విజువ లైజేషన్, అత్యాధునిక శస్త్రచికిత్సా పరికరాలు, మెరుగైన కదలికల సామర్థ్యం కలిగిన సాంకేతిక తతో, చిన్న కోతల ద్వారానే అత్యంత క్లిష్టమైన శస్త్రచికిత్సలను కూడా మరింత ఖచ్చితత్వంతో నిర్వహించడం సాధ్యమవుతోందన్నారు. మినిమల్లీ ఇన్వేసివ్ సర్జరీ వల్ల చిన్న కోతలతో శస్త్రచికిత్స, తగిన రోగుల్లో శస్త్రచికిత్స అనంతర నొప్పి తగ్గడం, కొన్ని శస్త్రచికిత్సల్లో రక్తస్రావం తగ్గడం, వేగంగా కోలుకోవడం, రోజువారీ కార్యకలాపాలకు త్వరగా తిరిగి చేరుకోవడం, తగిన సందర్భాల్లో ఆసుప త్రిలో ఉండే సమయం తగ్గడం, క్లిష్టమైన శస్త్రచికిత్సల్లో మరింత ఖచ్చితత్వం కలిగే ముఖ్య మైన ప్రయోజనాలు కలుగనున్నాయన్నారు.నేటి



ఆధునిక శస్త్రచికిత్స అంటే కేవలం చిన్న కోతలకే పరిమితం కాదని, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞా నం, అనుభవజ్ఞులైన సర్జన్ల నైపుణ్యం, రోగి సంక్షే మాన్ని సమన్వయం చేస్తూ మెరుగైన వైద్య ఫలితాలను సాధించడమే దీని ప్రధాన లక్ష్యమ న్నా రు. యశోద హాస్పిటల్స్, సికింద్రాబాద్‌లో అధు నాతన లాపరోస్కోపిక్,రోబోటిక్ శస్త్రచికిత్సా విధా నాలను అందుబాటులోకి తీసుకువస్తూ, క్లిష్టమైన జీర్ణకోశ సంబంధిత వ్యాధులకు ఆధునిక, సురక్షి తమైన సమర్థవంతమైన వైద్య సేవలు అందిం చేందుకు కట్టుబడి ఉన్నామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఆసుపత్రి మేనేజర్ శ్రీరాం సురేష్ పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ భీమాను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపీడీవో అనంతరావు పిలుపు

ఇందల్వాయి,బతుకమ్మ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించి తలపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఇందల్వాయి మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి అనంతరావు పిలుపునిచ్చారు, ఈ మేరకు ఆయన మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక చేయూత లభిస్తుందని వెల్లడించారు, నవంబర్ 19 నుండి ప్రతి ఒక్కరు ఆయా ప్రభుత్వ సచివాలయంలోని పంచాయతీ కార్యదర్శి కి ఆధార్ కార్డు తో సహా రేషన్ కార్డు కుటుంబ ఆదాయ సర్టిఫికేట్ను జీతపరిచి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, తెలంగాణలోని ప్రతి కుటుంబంలో ఒకరికి 5 లక్షల రూపాయల జీవిత బీమా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని ఆయన వెల్లడించారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు 18 ఏళ్ల నుండి 59 సంవత్సరాల వరకు



ఇందిరమ్మ జీవిత బీమా వర్తిస్తుందని ఆయన వివరించారు, ఆయన వెంట ఎంపీ ఓ శ్రీనివాస్, జి పి ఓ ప్రమోద్, ఏపీఓ పోశెట్టి, నితిన్ తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఇందూర్, బతుకమ్మ : 33/11 కేవీ సబ్‌స్టేషన్ వినాయక్ నగర్ పరిధిలోని 11 కేవీ వినాయక నగర్ 2 ఫీడర్స్, ఆర్యనగర్ 2 ఫీడర్స్ టవర్స్ పనుల చేయడానికి అవసరమైన నిర్వహణ పనులు చేపడుతున్నందున బుధవారం ఉదయం 10 నుండి సాయంత్రం 3 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏడిఈ ఓపీ టౌన్ 3 వినోద్ తెలిపారు. 11 కెవి ఆర్యనగర్ 2 ఫీడర్స్ పరిధిలోని విశాల్ మార్ట్ ఏరియా, ఓల్డ్ పోలీస్ స్టేషన్ ఏరియా, జాకీ షోరూం నిజామాబాద్ చికెన్ సెంటర్ ఏరియా, రామరాజు కాటన్, 11 కేవీ వినాయక నగర్ 2లోని ఐవోబీ బ్యాంకు, మొదటి లేడీ మేయర్ రోడ్డు, ఎలైట్ ఎంపోరియం, ఇండోస్ టవర్, ఆకాష్ బైజుస్ ఏరియా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు ఈ విషయాన్ని గమనించి, ముందస్తు ఏర్పాట్లు చేసుకుని, విద్యుత్ శాఖకు సహకరించవలసిందిగా కోరారు.

పెన్షన్ పెంపు కోసం కోటి ఉత్తరాల ఉద్యమం విజయవంతం చేయాలి

మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : దేశవ్యాప్తంగా ఈపీఎఫ్, ఈపీఎస్-95 లక్షలాది పెన్షనర్స్ కు అధిక పెన్షన్ పెంపు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతి ఏటా వచ్చే జీఎస్టీ ఆదాయం మొత్తంలో నుంచి ఏటా 1% శాతం మొత్తాన్ని ఈపీఎఫ్, ఈపీఎస్-95 పెన్షనర్స్ కు పెన్షన్ పెంపు కోసం ప్రత్యేక అదనపు పెన్షన్ ఆర్థిక నిధి చట్టం ఏర్పాటు ద్వారానే అధిక పెన్షన్ పెంపు సాధ్యమవుతుందని మజ్దూర్ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు రాపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఈపీఎఫ్, ఈపీఎస్-95 పెన్షన్స్ దారులు అందరికీ బీడీ కార్మికులకు 6000 పెన్షన్ పెంపు కోసం రిటైర్డ్ నెలసరి ఉద్యోగులకి 9000 పైన పెన్షన్ పెంపు కోసం ఎంజేపీ పార్టీ ఆధ్వర్యంలో పెన్షన్ పెంపుకోసం ప్రత్యేక అదనపు అర్థిక నిధి చట్టాన్ని పార్లమెంట్ లో చేయాని కోరుతూ కోటి ఉత్తరాల ఉద్యమాన్ని కోటగల్లిలో ప్రారంభించాం. 16-11-2026 సంవత్సరం నుండి 21-12-2026 సంవత్సరం వరకు కోటి ఉత్తరాల ఉద్యమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ నెల 19న జరగనున్న ఈపీఎఫ్, ఈపీఎస్-95 ట్రస్ట్ సమావేశం లో అధనపు అర్థిక నిధి అంశాన్ని చేర్చాలని కోరారు. ఇందుకోసం ప్రధానమంత్రికి, ఆర్థిక మంత్రికి, కార్మిక శాఖ మంత్రికి కేంద్ర పీఎఫ్ కమిషనర్ కి వినతి చేసారు. నిజామాబాద్ కార్యాలయంలో ఉన్నతాధికారి పీఎఫ్ కమిషనర్ కి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదరికం ప్రతిభకు అడ్డుకాకూడదు

విద్యార్థిని చదువుకు బాజిరెడ్డి జగన్ ఆర్థిక సహాయం



నిజామాబాద్ రూరల్, బతుక మ్మ : ప్రభుత్వ నర్సింగ్ కళాశా లలో సీటు సాధించిన విద్యార్థిని సంగెం ఇందూకు ఆమె అడ్మిష న్ ఫీజు చెల్లించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొం టున్న నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ రూరల్ ఇంచార్జ్ బాజిరెడ్డి జగన్ రూ.20,000 ఆర్థిక సహాయం అందించారు. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త సంగెం అరుణ కుమార్తె సంగెం ఇం దూకు దాస్‌నగర్‌లోని ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో సీటు సాధించడం అభినందనీయమని అన్నారు. అయితే, కుటుంబ ఆర్థిక పరిస్థితులు అను కూలంగా లేకపోవడంతో అడ్మిషన్ ఫీజు చెల్లించేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఆమె తల్లి తన దృష్టికి తీసుకువచ్చారని తెలి పారు. ఒక తల్లిగా ఇద్దరు పిల్లల భవి ష్యత్తు కోసం కష్టపడుతున్న ఆమె పరిస్థితిని అర్థం చేసుకుని, విద్యార్థిని చదువుకు ఎలాంటి ఆటంకం కలగ కూడదనే ఉద్దేశంతో రూ.20,000 ఆర్థిక సహాయం అందించినట్లు తెలి పారు. పేదరికం కారణంగా ప్రతిభావంతులైన విద్యార్థులు తమ లక్ష్యాల కు దూరం కాకూడదన్నారు. ముఖ్యంగా ఉన్నత విద్యను అభ్యసించాలనే పట్టుదల ఉన్న ఆడపిల్లలకు సమాజం అండగా నిలవాలని, ఒక అమ్మా యి చదువుకుంటే ఆ కుటుంబమే కాకుండా సమాజం కూడా అభివృద్ధి చెందుతుంది అని బాజిరెడ్డి జగన్ పేర్కొన్నారు. ఇందూ భవిష్యత్తులో మంచి నర్సుగా ఎదిగి పేదలకు, అవసరంలో ఉన్నవారికి సేవలు దించాలని ఆకాంక్షించారు.

రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

ఆర్మూర్, బతుకమ్మ : ఆర్మూర్ పట్టణం పిప్రి రోడ్డు లో గల తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ జూనియర్ బాయ్స్ కళాశాలను ఆర్మూర్ ఎమ్మెల్యే వైడి రాకేష్ రెడ్డి మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని కిచెన్ ను పరిశీలించి, విద్యార్థులకు అం దిస్తున్న ఆహార నాణ్యతను స్వయంగా తిని చూసి తెలుసుకున్నారు. కిచెన్ సిబ్బందితో మాట్లాడి వారి ఇబ్బందులు,అవసరాలు అడిగి తెలుసు కున్నాను. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, మెరుగైన వసతులు అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు.



చెవిలో పువ్వులు పెట్టుకుని
కార్మికుల వినూత్న నిరసన

26 వేల కనీస వేతనం కోసం కార్మికుల ఆందోళన



బాన్సువాడ, బతుకమ్మ : బాన్సువాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న సెక్యూరిటీ, పేషెంట్ కేర్, శానిటేషన్ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. చెవిలో పువ్వులు పెట్టుకుని తమ నిరసనను వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు మాట్లాడుతూ కార్మికులకు కనీస వేతనాన్ని రూ.26 వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రతినెలా 1వ తేదీన వారి బ్యాంకు ఖాతాల్లో వేతనాలు జమ చేయాలని కోరారు.అలాగే పండుగ సెలవులు, జాతీయ సెలవులతో పాటు మహిళా కార్మికులకు ప్రసూతి సెలవులు కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జైల్ సింగ్, సురేఖ, రాజ్ కుమార్, రాకేష్, అనురాధ, సంతోష్, రామ్ చరణ్, నరేందర్, సరిత, కళ్యాణి, శంకర్, సంగీత, నజియా, సాయిబాబా, డి. సాయిలు, గంగారాం తదితర కార్మికులు పాల్గొన్నారు.

స్పెషల్ ఫండ్ కేటాయిస్తే మరింత అభివృద్ధి..

8వ డివిజన్ లో నిర్మించే రోడ్డు పనులకు భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ ఫండ్ కేటాయిస్తే నియోజకవర్గంలో మరింత అభివృద్ధి జరుగుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ స్పష్టం చేశారు. నగరంలోని 8వ డివిజన్ లో గల సీతారాంనగర్ కాలనీ బంగారు మైసమ్మ ఆలయం సమీపంలో నిర్మించే రోడ్డు పనులకు మంగళవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల మున్సిపల్ కార్పొరేషన్ లో కేటాయించిన 20 లక్షల నిధులతో ప్రతి డివిజన్లో పనులు ప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. అలాగే కొన్ని డివిజన్లో కోటి రూపాయల పనులు కూడా ప్రారంభమయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా స్పెషల్ ఫండ్ కేటాయించలేదని చెప్పారు. మూడేళ్ళయినా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. నగరంలో కొన్ని డివిజన్ లలో నూతన కాలనీలు ఏర్పడుతున్నాయని, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కార్యక్రమంలో మేయర్ ఉమారాణి, కార్పొరేటర్ మఠం పవన్, కాలనీ పెద్దలు కిషన్, శ్రీనివాస్, విశ్వ సాయి, శివశంకర్, లింగాల క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముధోల్‌లో బీఆర్ఎస్‌లో భారీగా చేరికలు

బీజేపీకి గట్టి ఎదురుదెబ్బ.

ముధోల్, బతుకమ్మ : బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన 11 మంది సర్పంచులు, నలుగురు ఉపసర్పంచులు, పదుల సంఖ్యలో పలు పార్టీల నాయకులు చేరారు. ముధోల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ బలం చేకూరింది. వివిధ పార్టీలకు చెందిన ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో, పార్టీ సీనియర్ నాయకురాలు రమాదేవి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా కేటీఆర్ వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



భూముల రీ-సర్వే ప్రక్రియలో అలసత్వానికి తావిస్తే కఠిన చర్యలు

తహసీల్దార్లు, ఆర్ఐలు, సర్వేయర్లతో సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి





నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : ప్రభుత్వ మార్గదర్శకాలను తూచా తప్పకుండా పాటిస్తూ భూముల రీ-సర్వే ప్రక్రియను నిర్దేశిత గడువులోపు నాణ్యతతో పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. రీ-సర్వే ప్రక్రియలో ఎలాంటి అలసత్వం, నిర్లక్ష్యం వహించినా ఉపేక్షించేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (ఐడీఓసీ) కాన్ఫరెన్స్ హాల్‌లో తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లతో కలెక్టర్ రీ-సర్వే ప్రక్రియపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా రీ-సర్వే పురోగతిని, చేపట్టాల్సిన చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. భూముల రీ-సర్వే ప్రక్రియను అత్యంత ప్రాధాన్యతతో చేపట్టాలని కలెక్టర్ సూచించారు. క్షేత్రస్థాయిలో సర్వే పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశించిన సమయంలో ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.
. . . గ్రామ సభల ద్వారా రైతులకు అవగాహన
రీ-సర్వే ప్రక్రియపై రైతులు, భూ యజమానులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ అన్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సభలను ఏర్పాటు చేసి, రీ-సర్వే వల్ల కలిగే ప్రయోజనాలు, భూముల వివరాల నమోదు, భవిష్యత్తులో కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించాలని సూచించారు. రీ-సర్వేకు సంబంధించి రైతులు, భూ యజమానులకు ఉన్న సందేహాలను క్షేత్రస్థాయిలోనే నివృత్తి చేయాలని అధికారులను ఆదేశించారు.
భూముల రీసర్వే ద్వారా భూ రికార్డులను మరింత కచ్చితత్వంతో రూపొందించడంతో పాటు, భవిష్యత్తులో భూ వివాదాలకు ఆస్కారం లేకుండా చర్యలు తీసుకోవడమే ప్రభుత్వ లక్ష్యమని కలెక్టర్ తెలిపారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ ప్రభుత్వం రీ-సర్వే ప్రక్రియను చేపడుతోందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా రైతులు, భూ యజమానులకు అవగాహన కల్పించాలని అన్నారు. రీ-సర్వే సందర్భంగా భూ యజమానుల నుంచి వచ్చే అభ్యంతరాలు, సమస్యలను పెండింగ్‌లో ఉంచకుండా సకాలంలో పరిష్కరించాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా ప్రక్రియను నిర్వహించాలని, క్షేత్రస్థాయి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, ట్రైనీ కలెక్టర్ సురేష్, సంబంధిత శాఖల అధికారులు, అన్ని మండలాల తహసీల్దార్లు, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భద్రత

గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా ఈ నెల 19నుండి దరఖాస్తుల స్వీకరణ

పక్కాగా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ అర్బన్ , బతుకమ్మ : తెలంగాణాలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. ఈ పథకం అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ, ప్రజలకు అవగాహన కల్పించడం తదితర అంశాలపై మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పిస్తూ, అర్హత కలిగిన ప్రతి కుటుంబం వినియోగించుకునేలా సమన్వయంతో పని చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ నెల 19వ తేదీ నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల వారీగా దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ మేరకు ముందస్తుగానే అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని అన్నారు. ఈ పథకం కింద రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించబడుతుందని, కుటుంబంలో జీవనోపాధికి ప్రధానంగా ఆధారపడే వ్యక్తికి బీమా వర్తించేలా నమోదు ప్రక్రియ చేపట్టాలని సూచించారు. కుటుంబంలో ఒకరి కంటే ఎక్కువ మంది ఆదాయం ఆర్జించే వారు ఉన్నట్లయితే, బీమా వర్తించే వ్యక్తిని ఆ కుటుంబమే ఎంపిక చేసుకునే అవకాశం కల్పించాలన్నారు. కులం, మతం, ఆదాయ పరిమితులతో సంబంధం లేకుండా కుటుంబాలకు జీవిత బీమా భద్రత కల్పించడమే లక్ష్యంగా దీనిని అమలులోకి తెస్తోందని తెలిపారు. కుటుంబ పెద్ద లేదా జీవనోపాధికి ఆధారమైన వ్యక్తిని కోల్పోయిన సందర్భంలో ఆ కుటుంబం ఆర్థిక ఇబ్బందులకు గురికాకుండా అండగా నిలవడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు కలిగిన అర్హులైన వారు ఈ పథకం పరిధిలోకి వస్తారని, రేషన్ కార్డు ఉన్న కుటుంబాలతో పాటు, రేషన్ కార్డు లేని కుటుంబాల వివరాలను కూడా ప్రభుత్వ సర్వే అందుబాటులో ఉన్న కుటుంబ డేటా ఆధారంగా పరిశీలించి దరఖాస్తుల స్వీకరణ, నమోదు ప్రక్రియను నిర్వహించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు. బీమా ప్రయోజనం పొందే వ్యక్తి ఒకరిని లేదా ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసుకోవచ్చని కలెక్టర్ సూచించారు. ఒకరి కంటే ఎక్కువ మందిని నామినీలుగా ఎంపిక చేసిన సందర్భంలో, బీమా మొత్తాన్ని తమకు నచ్చిన విధంగా పంపిణీ చేసే వివరాలను సైతం నమోదు చేసుకునే అవకాశం కల్పించబడిం దని అన్నారు. దరఖాస్తు చేసుకునే సమయంలో నామినీలతో హాజరు కావాలని, నామినీ మైనర్ అయిన పక్షంలో అపాయింటీ రావాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు నమోదు సమయంలో కుటుంబ సభ్యుల వివరాలు, బీమా పొందే వ్యక్తి వివరాలు, నామినీల వివరాలను అత్యంత జాగ్రత్తగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. దరఖాస్తులో నమోదు చేసిన వివరాలను కుటుంబ సభ్యులకు పూర్తిగా చదివి వినిపించి, వారు అర్థం చేసుకున్న తరువాతనే వారి సంతకం తీసుకోవాలని సూచించారు. తాము ఏ పథకం కోసం దరఖాస్తు చేస్తున్నారో, ఎవరిని నామినీలుగా ఎంపిక చేసుకున్నారో ప్రతి కుటుంబానికి స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. దరఖాస్తుల స్వీకరణ గురించి ప్రజలకు ముందుగానే సమాచారం తెలియజేయాలని, అవసరమైన సిబ్బంది, కంప్యూటర్లు, ఇంటర్నెట్, ఇతర సాంకేతిక వసతులను అందుబాటు లో ఉంచాలని సూచించా రు. దరఖాస్తుదారులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు వెంట తేవాలని, రేషన్ కార్డు లేని కుటుంబాల విషయంలో కూడా ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కుటుంబ వివరాలను పరిశీలించి నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని జిల్లాలోని అర్హత కలిగిన ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకునేలా అధికారులు అంకితభావంతో కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రాజాగౌడ్, భుజంగరావు, జెడ్పీ సీ.ఈ.ఓ సాయాగౌడ్, సీ.పీ.ఓ రతన్, ఇంచార్జి డీ.పీ.ఓ నాగరాజు,తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి విగ్రహ ధ్వంసానికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలి

ఏర్పట్ల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్,ఎస్సై కి వినతి పత్రం అందజేత





ఏర్పట్ల,బతుకమ్మ; మెదక్ జిల్లా, గ్రామం నర్సాపూర్ వద్ద శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనను ఏర్పట్ల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మండల శాఖ తీవ్రంగా ఖండించింది.ఈ ఘటనకు బాధ్యులైన దోషులను గుర్తించి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ ఏర్పట్ల విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం సంఘం సభ్యులు ఏర్పట్ల మండల తహసీల్దార్, మల్లయ్య.మరియు ఎస్సై రాజేశ్వర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఇట్టి సందర్భంలో విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు మాట్లాడుతూ శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ధ్వంసమైన విగ్రహం స్థానంలో అదే స్థలంలో శ్రీ పోతులూరి వీరబ్ర హ్మేంద్ర స్వామి వారి విగ్రహాన్ని తిరిగి ప్రతిష్ఠిం చాలని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ధార్మిక ప్రదేశాలకు తగిన భద్రత కల్పించాలని కోరారు.ప్రజల మనోభా వాలను గౌరవిస్తూ ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం మండల అధ్యక్షుడు అక్కునూరు గంగాధర్, ఏర్పట్ల గ్రామ ఐక్య సంఘం అధ్యక్షుడు రాజారపు నరసయ్య,ఏర్పట్ల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు చంద్రయ్య, గుండోజు శ్రీనివాస్,రాజారపు నరేష్, సజ్జనపు రవి,స్వాతి అనిల్, దొంతుల గంగామోహన్, రాజారపు నరహరి, రాజారపు నరేందర్, పరికిపండ్ల నరేష్,ఆక్కు నురు వాసు,ఆక్కునూరు చిట్టి,మండల విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

సునీల్ రెడ్డికి ఎమ్మెల్యే పై ఆరోపణలు చేసే అర్హత లేదు..!

ఏర్గట్ల బి.ఆర్.ఎస్ మండల అధ్యక్షుడి విమర్శ



ఏర్గట్ల, బతుకమ్మ : ఏర్గట్ల మండల బి.ఆర్.ఎస్ పార్టీ కార్యాలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పూర్ణానందం మంగళవారం ఉదయం పత్రిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి పై ఆరోపణలు అసత్య ప్రచారాలు చేయడం సిగ్గుచేటని అన్నారు.
2008- 2009 నుండి సునీల్ రెడ్డి టిఆర్ఎస్ పార్టీలో ఉండి ఎలాగైనా ఎమ్మెల్యే కావాలనే ఉద్దేశంతోనే పార్టీలో మెసులుకున్నారు, సిద్ధాంతాలకు పార్టీ యొక్క నియమాలకు విరుద్ధంగానే అప్పటి నుండే కార్యకర్తలు చేసేవాడని అందుకే టిఆర్ఎస్ పార్టీ నుండి బయటకు వచ్చి ఎలాగైనా ఎమ్మెల్యే గా గెలవాలని అప్పటి నుండే మాజీ మంత్రి ప్రస్తుత బాల్కొండ ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి పైన అనుచిత వాక్యాలు చేయడమే పనిగా పెట్టుకొని ప్రజల యొక్క దృష్టిని ఆకర్షించే విధంగా అసత్య ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ఉమ్మడి రాష్ట్రంలో బాల్కొండ నియోజకవర్గం లోని పల్లెలో ఎలాటి అభివృద్ధి జరగలేదని పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన తర్వాత బాల్కొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ఎన్నో వేలాది కోట్ల రూపాయలు నిధులు తీసుకువచ్చి పల్లెలను అభివృద్ధి చేశారని, తాగునీటి సౌకర్యాలకి, మౌలిక వసతులకు, గ్రామాల్లో రవాణా వ్యవస్థ ఎంతో అభివృద్ధి చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలు గడుస్తున్న బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా ఉండి అభివృద్ధికి ఏలాంటి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేశావని పూర్ణానందం విమర్శించారు. అభివృద్ధి చేయడం పక్కనబెట్టి బాల్కొండ నియోజకవర్గంలోని పెద్దవాగు పరిహవా ప్రాంతాల్లో ఉన్న గ్రామాలలో కాంగ్రెస్ నాయకులతో ఇసుక దందా చేసుకుంటూ సొమ్ము చేసుకుంటున్నావు, ఈ కార్యకర్తలతో అక్రమ వసూలు చేస్తూ పబ్బం గడుపుతున్నావు,ఏర్గట్ల మండలం బట్టాపూర్ తొర్తి గ్రామాల్లో నీ కార్యకర్తలతో ఉసుక దందా నడిపిస్తూ నీ యొక్క గడిని నింపుకుంటున్నావు,ఇసుక తరలించే ఒక్కో ట్రాక్టర్ ట్రిప్‌కు 600/ వరకు వసూలు చేస్తు ఇసుక వ్యాపారుల నుంచి భారీ మొత్తంలో వసూళ్లు చేస్తూ కొందరు కాంగ్రెస్ నాయకుల నుండి మామూల్లు అందుకుంటున్నావు. పెద్దవాగు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ ఇసుక తవ్వాలి, ఎక్కడ నుంచి తరలించాలి, ఒక్క ట్రిప్‌కు ఎంత ధర వసూలు చేయాలి అనే విషయాలను మోర్తాడ్‌లోని నీ యొక్క గడిలో నిర్ణయించడం జరుగుతుందని స్థానికులు ఆరోపిస్తున్నారు.వారు నిర్ణయించిన ధరకు ఇసుక నిర్ణయించడానికి అంగీకరించని వారిపై ఇసుక సరఫరా నిలిపివేస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఇసుక తవ్వకాలు,తరలింపులు జరుగుతున్నాయా?ఒక్కో ట్రిప్‌కు వసూలు చేస్తున్న 600/ ఎక్కడికి వెళ్తోంది?ఈ వసూళ్ల వెనుక ఎవరెవరి పాత్ర ఉంది?అనే అంశాలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇకనైనా వ్యక్తిగత దూషణలు మానుకొని మీ ప్రభుత్వం అధికారం లో ఉంది కావున అభివృద్ధి కోసం నిధులు తీసుకువచ్చి పల్లెలను అభివృద్ధి చేయాలని ఆశిస్తున్నామని, అనవసర వాక్యాలు చేస్తే బిఆర్ఎస్ కార్యకర్తల సహించేది లేదని ఖబర్దార్ సునీల్ రెడ్డి,ఇకనైనా ఆరోపణలు మానుకొని అభివృద్ధి పై దృష్టి సాధించాలని కోరారు.ఈ కార్యక్రమం లో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణానందం, ఏర్గట్ల గ్రామ సర్పంచ్ కోలా ప్యాక ఉపేందర్ రెడ్డి, సొసైటీ అధ్యక్షుడు బర్ల చిన్న నరసయ్య,మాజీ జెడ్పీటీసి గుల్లె రాజేశ్వర్, మాజీ ఎంపీటీసీ డాక్టర్ మధు, సున్నపు అంజయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దేవుడు నరసయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం రమేష్, లక్కం నరసయ్య,అట్లా పోశయ్య,బద్దం ప్రభాకర్, ఏలేటి బాలకిషన్, కుశ లింబాద్రి,చిటిమల పౌలింగ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం





ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి
లబ్ధిదారులకు నూతన చేయూత పెన్షన్ ల పంపిణీ

రుద్రూర్, బతుకమ్మ : పేదలకు అండగా ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ల మంజూరు కార్యక్రమంలో భాగంగా రుద్రూర్ మండల కేంద్రంలో మంగళవారం అర్హులైన లబ్ధిదారులకు చేయుత పెన్షన్ ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరేలా కృషి చేస్తామన్నారు. తెలంగాణలో పింఛన్ల కోసం ఎదురు చూస్తున్న అర్హులైన లబ్ధిదారులకు నూతన చేయూత పింఛన్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. మండలంలో మొత్తం 369 మందికి పెన్షన్లు మంజూరయ్యాయని తెలిపారు. ఇందులో వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, చేనేత, కల్లుగీత కార్మికులకు పెన్షన్ మంజూరు పత్రాలను అందజేశామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుండి పేద, మధ్యతరగతి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇల్లు, మహిళలకు ఉచిత బస్సు, ఉచిత విద్యుత్, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలకు అండగా నిలుస్తుందని తెలియజే శారు. అదేవిధంగా బాన్సువాడ నియోజకవర్గంలో ఇల్లు లేని నిరుపేదలు ఉండద్దని, ఖాళీ స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ. ఐదు లక్షలు మంజూరు చేస్తుందని వివరించారు. కావున లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్ర మంలో ఆర్డిఓ విజయ లక్ష్మి, ప్రత్యేకాధికారి అరవింద్ రెడ్డి, ఇంచార్జ్ ఎంపిడిఓ హరి ప్రసాద్ గౌడ్, వర్ని మార్కెట్ కమిటీ చైర్మన్ సురేష్ బాబా, రుద్రూర్ గ్రామ సర్పంచ్ ఇందూరు సునీత చంద్రశేఖర్, పార్టీ మండల అధ్యక్షులు తోట అరుణ్ కుమార్, మాజీ జెడ్పిటిసి నారోజీ గంగారం, మాజీ విండో చైర్మన్ పత్తి రాము, రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు తోట సంగయ్య, రాయకూర్ మాజీ ఎంపీటీసీ అనిల్ పటేల్, రాయకూర్ మాజీ విండో చైర్మన్ సంగమేశ్వర రావు, ఐకేపి ఏపిఎం బస్వంతు రావు, సర్పంచులు చిక్కడపల్లి సర్పంచ్ మచ్చురి రమేష్, అక్బనగర్ సర్పంచ్ రాంబాబు, రాణంపల్లి సర్పంచ్ కొండలవాడి శంకర్, రాయకూర్ సర్పంచ్ గంగామణి గంగారాం, ఆయా గ్రామాల సర్పంచులు, వార్డు మెంబర్లు , వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెన్షన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వేకు సహకరించాలి

అదనపు కలెక్టర్ రాజాగౌడ్



మాక్లూర్, బతుకమ్మ : భూముల రీసర్వే నిబంధనల ప్రకారం పకడ్బందీగా నిర్వహిస్తూ, రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ రాజాగౌడ్ అధికారులను ఆదేశించారు. రీ సర్వే ప్రక్రియను పురస్కరించుకుని మాక్లూర్ మండలం లక్ష్మాపూర్ లో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రీ సర్వే జరిపిస్తోందని అన్నారు. రీ సర్వేతో భూముల సరిహద్దు సమస్యలకు పరిష్కారం లభిస్తుందని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకొని రీ సర్వే కు సహకరించాలని కోరారు. అయితే సర్వే చేసే ముందు సంబంధిత రైతులకు తప్పనిసరిగా సమాచారం ఇచ్చి వారి సమక్షంలోనే సర్వే నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సభలో నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, తహసీల్దార్ శేఖర్, స్థానిక అధికారులు, రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

గోమాతను పూజించే భూమి పావనం

గోపాష్టమి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ అర్బన్, బతుకమ్మ : సనాతన ధర్మంలో గోమాతను, స్త్రీని పూజించే భూమి పావనమవుతుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. గోశాల కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గోపాల్ బాగ్ లో గోపాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హిందూ ధర్మంలో గోమాతకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. గోమాతను పూజిస్తే ముక్కోటి దేవతలను పూజించిన పుణ్యం వస్తుందన్నారు. ఇందూరు గోశాలకు దక్షిణ భారతదేశంలోనే పేరు ప్రతిష్టలు ఉన్నాయన్నారు. ఈ గోశాలకు సుమారు వందేళ్ల చరిత్ర ఉందన్నారు. భవిష్యత్తులో గోశాలకు ఎటువంటి అవసరం ఉన్నా..తాను ముందుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గోశాల కమిటీ అధ్యక్షులు పవన్ కేడియా, ట్రస్ట్ అధ్యక్షులు కైలాష్ గోయెంకా, కార్యదర్శులు మాస్టర్ శంకర్, కమల్ ఇసాని, కోశాధికారి ధన్వాల్ శ్రీనివాస్, సీనియర్ ట్రస్ట్ మెంబర్ ప్రదీప్ జై భీమానీ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మోటూరి దయానంద్ గుప్త, ప్రధాన కార్యదర్శి మోహన్ రెడ్డి, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజు, రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి ధన్ పాల్ దత్తు బిజెపి సీనియర్ నాయకులు ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్ ఎఫ్ నిధుల శాతం పెంచాలి

చెక్కుల పంపిణీలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : సీఎంఆర్ఎఫ్ బిల్లులను సుమారు 50 శాతం ఇవ్వాలని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తెలిపారు. నగరంలోని సుభాష్ నగర్ లో గల క్యాంపు కార్యాలయంలో మంగళవారం సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పేదలకు సీఎంఆర్ఎఫ్ ఒక వరంలాంటిదన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలు వినియోగించుకునే ఈ పథకంలో 20 శాతం మాత్రమే ఇస్తున్నారన్నారు. అలాగే నియోజకవర్గంలోని ప్రజలకు ఆరోగ్యపరంగా ఎటువంటి అవసరం ఉన్నా.. ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య మందేలా చూస్తానన్నారు. ప్రధానంగా దీర్ఘకాలిక వ్యాధులు, శస్త్ర చికిత్సలు అవసరమైతే నిమ్స్ లో కూడా వైద్యం అందేలా ఎల్ వోసీ ఇచ్చి సహకరిస్తామన్నారు. అలాగే బీబీ నగర్ లో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఎయిమ్స్ లోనూ అద్భుతమైన వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు మఠం పవన్, జగదీష్ కులకర్ణి, మల్యాయి మహేందర్, విజయ మల్లేష్ యాదవ్, న్యాలం సునీత రాజు, కల్లె అర్చనా చిరంజీవి, జ్యోతి మురళి, నాయకులు పంచరెడ్డి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

అత్యవసర సమయంలో అండగా.. సీఎం సహాయనిధిలి

6 లక్షల విలువ చేసే ఎల్.ఓ.సి లెటర్ అందజేసిన ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డి



ఇందల్వాయి, బతుకమ్మ : నిరుపేదలకు అత్యవసర సమయంలో కొండంత అండగా ముఖ్యమంత్రి సహాయనిధి ఉపయోగపడుతుందని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి పేర్కొన్నారు.డిచ్ పల్లి మండలం మిట్టపల్లి తాండా గ్రామానికి చెందిన భూక్యా సిద్ధు అనారోగ్య సమస్యలతో.. హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. శస్త్ర చికిత్స నిమిత్తం రూ.6లక్షలు ఖర్చు అవుతుందని వైద్యులు సూచించారు. దీంతో 6లక్షలకు సంబంధించి ఎల్.ఓ.సి లెటర్ ను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం అందజేశారు. ఈ మేరకు బాధిత కుటుంబ సభ్యులతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు,స్థానిక సర్పంచ్ గ్రామస్తులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఓయూ ఆర్ట్స్ కాలేజి ప్రిన్సిపాల్ గా విజయ



హైదరాబాద్, బతుకమ్మ : ఉస్మానియా యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ నూతన ప్రిన్సిపాల్‌గా ప్రొ.విజయ నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఉస్మానియా యూనివర్సిటీ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఆర్ట్స్ అండ్ సోషల్ సైన్సెస్ నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆంగ్ల విభాగానికి చెందిన ప్రొఫెసర్ బి.విజయకు ఓయూ వీసీ కుమార్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్‌గా తన పదవీకాలంలో విలువైన సేవలు అందించి, అంకితభావంతో పనిచేసి, కళాశాల అభివృద్ధికి విశేషమైన కృషి చేసిన ప్రొఫెసర్ చింతకింద కాశీంకి కృతజ్ఞతలు, అభినందనలు తెలియజేశారు. ప్రొఫెసర్ బి.విజయ పదవీకాలం నూతన విజయాలతో, విద్యాపరమైన ఉన్నత ప్రమాణాలతో, మరింత ప్రగతితో కొనసాగాలని ఓయూ వీసీ ఆకాంక్షించారు.

10వ తరగతి విద్యార్థులకు అల్ ఇన్ వన్ పుస్తకాల పంపిణీ

65 ఏళ్లుగా విద్యార్థులకు అండగా ఎంఐఎం.



బాన్సువాడ, బతుకమ్మ : విద్యార్థుల విద్యాభివృద్ధికి తోడ్పాటునం దించడమే లక్ష్యంగా ఎంఐఎం పార్టీ గత 65 సంవత్సరాలుగా విద్యార్థులకు అల్ ఇన్ వన్ పుస్తకాలను పంపిణీ చేస్తోందని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు సయీద్ ఖాన్ అన్నారు.బాన్సువాడ పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని మైనార్టీ ఫంక్షన్ హాల్‌లో పదో తరగతి ఉర్దూ మీడియం విద్యార్థులకు సలార్-ఎ-మిల్లత్ పేరుతో మోడల్ పేపర్లు, అల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్‌ను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా సయీద్ ఖాన్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలకు ప్రణాళికాబద్ధంగా సిద్ధమై మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల చదువుకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ఎంఐఎం పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 17వవార్డు ఎంఐఎం కౌన్సిలర్ ఫరహా నాజ్ లాయఖ్ , జిల్లా జాయింట్ సెక్రటరీ మహమ్మద్ రషీద్, మహమ్మద్ హాషిమ్ ఖాన్, అంజద్ ఖాన్, సయ్యద్ రసూల్, అహ్మద్ , విద్యార్థులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే



ఎల్లారెడ్డి, బతుకమ్మ : కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ మంగళవారం కలిసారు. 13 ప్రధాన ప్రజా సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ కు సమర్పించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల భవనాలకు స్థలాల కేటాయింపు, రైతుల భూ సమస్యలు, పట్టాదార్ పాస్‌బుక్‌ల జారీ, నకిలీ విత్తనాల నియంత్రణ, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సమస్యలు, పేదలకు ఇంటి స్థలాలు, జర్నలిస్టుల సంక్షేమం, కమ్యూనిటీ భవనాల నిర్మాణం తదితర అంశాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అలాగే రైతులకు మొక్కజొన్న: జొన్న కొనుగోలు పరిమితుల పెంపు, ఖాళీ రేషన్ షాప్ డీలర్ పోస్టుల భర్తీ, కొత్త మీ-సేవ కేంద్రాల ఏర్పాటు సహా మొత్తం 13 అంశాలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

శబరిమలలో తెర్చుకున్న ధర్మశాస్తా సన్నిధానం



వెబ్ డెస్క్, బతుకమ్మ : మంగళవారం తెల్లవారుజామున శబరిమలై అయ్యప్ప ఆలయాన్ని శాస్త్రోక్తంగా వృశ్చిక మాస పూజలు , మండల పూజల కోసం ద్వారాలు తీశారు. కొత్త మేల్శాంతి బ్రహ్మశ్రీ అరీశ్వర సుబ్రహ్మణ్యన్ శంకరన్ నంబూదిరి చేతుల మీదుగా , తంత్రి బ్రహ్మశ్రీ స్వామి కందరరు బ్రహ్మదత్తన్ మార్గదర్శకత్వంలో శబరిమల శ్రీ ధర్మశాస్తా సన్నిధానం తలుపులు తీసే కార్యక్రమం నిర్వహించారు.

నేషనల్ లెవల్ సాఫ్ట్ బాల్ పోటీలకు ఎస్. ఆర్ జూనియర్ కాలేజ్ విద్యార్థిని భవ్య శ్రీ

అభినందించిన ఎస్సార్ కళాశాలల డీజీఎం గోనె గోవర్ధన్ రెడ్డి



నిజామాబాద్ ప్రతినిధి, బతుకమ్మ :నేషనల్ లెవల్ అండర్ 19 సాఫ్ట్ బాల్ పోటీలకు గంగస్తాన్ ఎస్. ఆర్ కాలేజీ విద్యార్థిని భవ్యశ్రీ ఎంపిక య్యింది. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో ఇటీవల నిర్వహించిన అండర్-19 ఇయర్స్ సాఫ్ట్ బాల్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు ఘనంగా జరిగాయి. ఈ రాష్ట్ర స్థాయి పోటీల్లో గంగస్తాన్ ఎస్.ఆర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థిని భవ్య శ్రీ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. పంజాబ్ రాష్ట్రం లోని చండీగఢ్ లో ఈ నెల 18నుండి 22 జరుగనున్న నేషనల్ లెవల్ సాఫ్ట్ బాల్ పోటీల్లో భవ్యశ్రీ పాల్గొననుంది.ఈ విషయాన్ని కళాశాల ఫిజికల్ డైరెక్టర్ వినోద్ రెడ్డి తెలిపారు. భవ్య శ్రీ జాతీయ స్థాయికి ఎంపిక కావడం పట్ల కళాశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సూర్య భవ్యశ్రీ ని ఘనంగా సత్కరించారు. అనంతరం డీజీఎం గోవర్ధన్, మాట్లాడుతూ మా కళాశాల లో చదువు తో పాటు క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని రాష్ట్ర,జాతీయ స్థాయిలో మా విద్యార్థులు రాణిస్తున్నారని తెలిపారు. చదువులో ఇదివరకే రాష్ట్రస్థాయిలో నీట్ ఎం బి బి ఎస్ లో,నిట్ ,ఐ ఐ టీ , జేమైన్స్ ఈ ఈ లో , ఎంసెట్ లో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని,క్రీడల్లో కూడా జిల్లా,రాష్ట్ర,జాతీయస్థాయిలో మా యొక్క కళాశాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇంచార్జ్, శ్రీకాంత్, డీన్ రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్ హనుమంత్ రావు అధ్యాపకులు,విద్యార్థులు ఆమెను అభినందించి, జాతీయ స్థాయి పోటీల్లో కూడా విజయం సాధించాలని ఆకాంక్షించారు.

టీఎన్జీవో సభ్యత్వ నమోదులో ఉద్యోగులందరూ పాల్గొనాలి

ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్



నిజామాబాద్ సిటీ, బతుకమ్మ : టీఎన్జీవో సభ్యత్వ నమోదులో ఉద్యోగులందరూ పాల్గొనాలని ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం టీఎన్జీవో భీంగల్ యూనిట్, ఎస్సారెస్పీ యూనిట్ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్ లు హాజరై యూనిట్ ఉద్యోగుల సమస్యలపై చర్చించిన అనంతరం 2026-27 సం.నికి గాను టీఎన్జీవో సభ్యత్వాన్ని వివిధ శాఖల ఉద్యోగులకు అందజేసి టీఎన్జీవో సంఘం, సభ్యత్వం ప్రాముఖ్యతను వివరించారు. ప్రభుత్వానికి ఉద్యోగులకు వారధిగా నిలిచి ఉద్యోగుల సమస్యలను ఒకటిఒకటిగా పరిష్కరించుటలో టీఎన్జీవో కీలక పాత్ర వహిస్తున్న రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మారం జగదీశ్వర్, హుస్సేనీలకు టీఎన్జీవో నిజాంబాద్ జిల్లా పక్షాన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.అనంతరం ఉద్యోగుల సమస్యలపై సుదీర్ఘంగా చర్చించి, ఉద్యోగుల సమస్యలే ముఖ్యమని భావిస్తున్న టీఎన్జీవో సంఘం, ప్రతి ఉద్యోగికి నిరంతరం అండగా ఉంటుందని తెలియజేశారు.ఈ సమావేశానికి టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్,టీఎన్జీవో భీశీగల్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు సృజన్ కుమార్, సాయికుమార్ గౌడ్ ,నిజామాబాద్ అర్బన్ యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ హుస్సేన్, మారుతి, ఆర్మూర్ యూనిట్ అధ్యక్షులు శశికాంత్ రెడ్డి, ఎస్సారెస్పీ యూనిట్ అధ్యక్షులు ప్రవీణ్ రాజ్, జిల్లా ఉపాధ్యక్షులు మాణిక్యం,జిల్లా కార్యవర్గ సభ్యులు స్వామి, కుంట శ్రీనివాస్, టీఎన్జీవో ముఖ్య సలహాదారులు వనమాల సుధాకర్,క్లాస్ 4 యూనియన్ జిల్లా అధ్యక్షులు నేరెళ్ల శ్రీనివాస్,ఇరు యూనిట్ కార్యవర్గ సభ్యులు రవి, నరేష్, నవీన్ ,జాన్ వెస్లీ,రియాజ్, నరేందర్ ,రవి, సామ్యూల్ వెస్లీ, ఆజాం,భూమయ్య, రాజారెడ్డి, వివిధ శాఖల ఉద్యోగులు, మహిళా ఉద్యోగ సోదరీమణులు హాజరై టీఎన్జీవో సభ్యత్వాన్ని స్వీకరించారు.

కామారెడ్డిలో బియ్యం ధరల కృత్రిమ పెంపును నియంత్రించాలి..

అక్రమ నిల్వలపై కొరడాఝుళిపించాలి

కిలో రూ.90 నుంచి రూ.130 వరకు విక్రయాలు.. సామాన్యులపై పెరుగుతున్న భారం



భిక్కనూరు,బతుకమ్మ:కామారెడ్డి జిల్లాలో బియ్యం ధరల కృత్రిమ పెంపు, అక్రమ నిల్వలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా పౌరసరఫరాల అధికారి (ణజూూ) వెంకటేశ్వర్లుకు నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ యాంటీ క్రైమ్ కంట్రోల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (చీఎ=ూజజజ×) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్ మంగళవారం ఫిర్యాదు చేశారు.జిల్లాలో కొంతకాలంగా బియ్యం ధరలు అమాంతం పెరిగిపోయాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో కిలో రూ.40కి లభించిన బియ్యం ఇప్పుడు రూ.90 నుండి130 వరకు విక్రయిస్తున్నారని, దీంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కొంతమంది వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, అక్రమంగా నిల్వలు చేసుకుని ధరలుపెంచుతున్నారని ఆరోపించారు. వెంటనే జిల్లావ్యాప్తంగా రైస్ మిల్లులు హోల్ సేల్ రిటైల్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి, అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకోవాలని కోరారు.ధరలను అదుపులో ఉంచి, సామాన్యులకు అందుబాటు ధరలో బియ్యం లభించేలా చర్యలు తీసుకోవాలని నిబంధనలు ఉల్లంఘించిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డీసీఎస్ఓను కోరినట్లు శ్రీరామ్ వెంకటేష్ తెలిపారు.

యువతిని లైంగిక వేధింపులకు గురి చేసిన యువకుడికి రెండున్నరేళ్ల కఠిన కారాగారం

పదివేల రూపాయల జరిమానా

నిజామాబాద్ స్పెషల్ సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ తీర్పు

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :ఇరవై ఏళ్ల యువతిని లైంగిక వేధింపులకు గురి చేసిన ఇరవై ఆరేళ్ళ పుల్కంటి రాజ్ కుమార్ కు రెండు సంవత్సరాల ఆరు నెలల కఠిన కారాగార శిక్ష విధిస్తూ మహిళలపై జరిగిన అత్యాచారాల విచారణ న్యాయస్థానం నిజామాబాద్ స్పెషల్ సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ మంగళవారం తీర్పు చెప్పారు. తీర్పులోని వివరాలు. మెదక్ జిల్లా నారాయణ ఖేడ్ మద్వార్ నివాసుడైన అంబులెన్సు డ్రైవర్ పుల్కంటి రాజ్ కుమార్ నిజామాబాద్ నగరానికి చెందిన ఒక యువతి ప్రేమించుకున్నారు .ప్రేమవ్యవహారంలో అతని ప్రవర్తన నచ్చని ఆమె అతనితో వ్యక్తిగత సంబంధాలు తెంచుకున్నది. కొన్నాళ్లకు ఆమె తల్లిదండ్రులు వేరొక వ్యక్తితో పెళ్లి సంబంధం కుదిర్చి నిశ్చితార్థం చేశారు. ఈ విషయం తెలుసుకున్న రాజ్ కుమార్ 2026 ఫిబ్రవరి 2 న నిజామాబాద్ చేరుకుని యువతిని ఉద్దేశించి మనం కలిసి దిగిన ఫొటోలు, వీడియోలు నా ఫోన్ లో ఉన్నాయి అవి నీకు నిశ్చితార్థం జరిగిన వారికి సోషల్ మీడియాలో పెట్టి బద్నామ్ చేస్తాను అని బెదిరింపులు చేశాడు.నన్ను ప్రేమించు, శరీరక వాంఛ తీర్చమని బలవంతం చేశాడు. అతను అనుకున్న విధంగానే ఆమెతో నిశ్చితార్థం జరిగిన వారికి సోషల్ మీడియాలో పంపించి ఆమె నిశ్చితార్థం చెడగొట్టాడు.
సదరు నేర అభియోగాలు కోర్టు నేర న్యాయ విచారణలో రుజువు కావడంతో ముద్దాయి రాజ్ కుమార్ కు రెండు సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ స్పెషల్ సెషన్స్ జడ్జి దుర్గా ప్రసాద్ తీర్పు వెలువరించారు. జరిమానా చెల్లించని పిదప అదనంగా ఆరు నెలల జైలుశిక్ష అనుభవించాలని న్యాయమూర్తి తమ తీర్పులో పేర్కొన్నారు. నిజామాబాద్ నగర ఐదవ టాన్ పోలీసుల తరపున డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ రజని ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

శ్రీలక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎస్‌బీఐ డీజీఎం

భీమ్‌గల్, బతుకమ్మ :మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) డిప్యూటీ జనరల్ మేనేజర్ (డీజీఎం) విజయ్ కుమార్ సాహు దర్శించుకున్నారు.కార్తీక మాస బ్రహ్మోత్సవాల సందర్భంగా లింబాద్రిగుట్టకు విచ్చేసిన ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఆయనకు స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు.అనంతరం ఆలయ సంప్రదాయం ప్రకారం తీర్థప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం చేశారు. ఆయన వెంట భీంగల్ రైస్ మిల్ వ్యాపారి భూమయ్య, నితిన్ తదితరులు ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలి

ప్రైవేట్ పాఠశాలల మనుగడకు రక్షణ..

తల్లిదండ్రులపై ఫీజుల భారం పడకూడదు

బి ఎస్ ఏ ఓ టీ. ఫౌండర్ డాక్టర్. షఫీ షేఖ్

భీమ్‌గల్, బతుకమ్మ : తెలంగాణలో ప్రతిపాదిత నూతన 10+2 విద్యా విధానం విద్యార్థుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఉండాలని, అదే సమయంలో ప్రైవేట్ పాఠశాలల మనుగడకు రక్షణ కల్పించాలని బడ్జెట్ స్కూల్స్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఫౌండర్, భీంగల్ లిటిల్ ఫ్లవర్ హైస్కూల్ డైరెక్టర్ డాక్టర్ షఫీ షేక్ అన్నారు.2027--28 విద్యా సంవత్సరం నుంచి నూతన విద్యా నిర్మాణాన్ని అమలు చేయాలనే ప్రతిపాదన నేపథ్యంలో ఆయన మాట్లాడుతూ.. విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకురావడం ఆహ్వానించదగిన విషయమే అయినప్పటికీ, వాటి అమలులో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రైవేట్ పాఠశాలల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.నర్సరీ నుంచి నాలుగో తరగతి వరకు ప్రాథమిక విద్య, ఐదు నుంచి ఎనిమిదో తరగతి వరకు మాధ్యమిక విద్య, తొమ్మిది నుంచి పన్నెండో తరగతి వరకు సీనియర్ సెకండరీ విద్యగా విభజించే ప్రతిపాదనపై ప్రభుత్వం సమగ్ర విధివిధానాలు రూపొందించాలని సూచించారు. ఇంటర్మీడియట్ విద్యను పాఠశాల విద్యతో అనుసంధానించే క్రమంలో సిలబస్, పరీక్షల విధానం, విద్యార్థుల ఉన్నత విద్యా అవకాశాలపై స్పష్టత ఇవ్వాలన్నారు. ప్రస్తుతం తక్కువ ఫీజులతో విద్యాసేవలు అందిస్తున్న బడ్జెట్ ప్రైవేట్ పాఠశాలలు కొత్త విధానం అమలుతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి రాకూడదన్నారు. 11, 12 తరగతుల నిర్వహణకు అవసరమైన తరగతి గదులు, ప్రయోగశాలలు, అధ్యాపకుల నియామకం వంటి అంశాలపై పాఠశాలలకు తగిన గడువు,



వెసులుబాటు కల్పించాలని కోరారు. పాఠశాలల నిర్వహణ ఖర్చులు పెరిగే కారణంగా తల్లిదండ్రులపై అదనపు ఫీజుల భారం పడకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయుల ఉద్యోగ భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ఇప్పటికే పనిచేస్తున్న వారికి కొత్త విధానానికి అనుగుణంగా శిక్షణ పొందేందుకు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు.నీట్, జేఈఈ, ఎంసెట్ వంటి ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేసే విధానం, ఇంటర్మీడియట్ అధ్యాపకుల భవిష్యత్తు, పాఠశాలల గుర్తింపు, బోర్డు పరీక్షల నిర్వహణ వంటి అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని సూచించారు.విద్యా సంస్కరణల అమలుకు ముందు ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘాలు, బడ్జెట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో ప్రభుత్వం చర్చలు జరపాలని కోరారు. కొత్త విధానం అమలుకు సంబంధించిన సమగ్ర పాలసీ డాక్యుమెంట్‌ను ముందుగానే ప్రకటించి, దశలవారీగా అమలు చేయాలని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుబాటులో ఉండటం, తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకపోవడం, ప్రైవేట్ పాఠశాలల మనుగడకు రక్షణ కల్పించడం, ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించడం వంటి అంశాలే నూతన విద్యా విధానానికి ప్రధాన లక్ష్యాలుగా ఉండాలని డాక్టర్ షఫీ షేక్ అభిప్రాయపడ్డారు.





శ్రీవారి కొండపై ధ్వజారోహణం

నేడు స్వామివారి ఎదుర్కోలు ఉత్సవం.

భీమ్ గల్, బతుకమ్మ :మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్టపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి బ్రహ్మోత్సవాలు భక్తిభావంతో, అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఆలయ ప్రాంగణంలో ధ్వజారోహణ మహోత్సవాన్ని అర్చకులు వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామివారి కల్యాణ మండపంలో గరుడ పటాన్ని ప్రతిష్ఠించి, ఉత్సవమూర్తుల సమక్షంలో ప్రత్యేక పూజలు, యజ్ఞ కార్యక్రమాలు చేపట్టారు. శ్రీమహావిష్ణువుకు అత్యంత ప్రీతిపాత్రమైన గరుడ ధ్వజానికి విశేష పూజలు నిర్వహించి, హోమ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో జరిపించారు. పట్టు వస్త్రంపై హోమపూజలు నిర్వహించడంతో పాటు సప్తదశ కలశ స్థాపన, షోడశోపచార పూజా విధానాలతో కలశాలకు పూజలు నిర్వహించారు. అనంతరం పవిత్ర జలాలతో అభిషేకాలు జరిపి ప్రాణప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు.ధ్వజారోహణంలో భాగంగా గరుడ పటానికి ప్రత్యేక నైవేద్యాలు సమర్పించి, గరుడ ముద్దలను నూతన జంటలకు సంతానం కావాలని స్వామివారిని ప్రార్థిస్తు ప్రసాదంగా అందించారు. . మహిళా భక్తులు మంగళహారతులతో స్వామివారికి నీరాజనాలు సమర్పించగా, ఆలయ ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. వాయిస్ R స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ జనరల్ మేనేజర్ (డి జి యం) విజయ్ కుమార్ సాహు ఈ వేడుకలకు భీమ్ గల్ పరిసర ప్రాంతాలతో పాటు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. గోవింద నామస్మరణలు, భక్తుల



జయజయధ్వానాలతో లింబాద్రిగుట్ట మారుమోగింది. స్వామివారి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకుని భక్తులు పులకించిపోయారు.











బూస జనార్దన్ కు బెయిలు మంజూరు చేసిన హైకోర్టు, జైలు నుండి విడుదల

నిజామాబాద్ లీగల్, బతుకమ్మ :మావోయిస్టులకు పేలుడు పదార్థాలు సరఫరా చేస్తున్నాడనే నేరారోపణలో నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు చే పది సంవత్సరాల జైలుశిక్షకు గురైన బూస జనార్దన్ కు తెలంగాణ రాష్ట్ర హైకోర్టు బెయిలు మంజూరు చేసింది.పదివేల వ్యక్తిగత పూచికత్తుతో పాటు అంతే మొత్తంలో ఇద్దరి జమానాతు నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో సమర్పించాలని బెయిలు ఉత్తర్వులో పేర్కొన్నది. హైకోర్టు ఉత్తర్వుల మేరకు వ్యక్తిగత బాండ్ తో పాటు ఇద్దరి జమానతు పేపర్స్ న్యాయవాది పరుచూరి శ్రీధర్ కోర్టులో సమర్పించడంతో వాటిని పరిశీలించిన న్యాయమూర్తి దుర్గా ప్రసాద్ ఆమోదించారు. అనంతరం బూస జనార్దన్ విడుదల చేయాలని నిజామాబాద్ జిల్లా కేంద్ర కారాగార అధికారులకు ఉత్తర్వులు పంపించారు.బెయిలు ఉత్తర్వులు స్వీకరించిన అధికారులు జనార్దన్ ను విడుదల చేశారు.

జైలుశిక్ష, బెయిలు నేపథ్యం

నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి పోలీస్ స్టేషన్ హౌస్ అధికారి నమోదు చేసిన ఒక క్రిమినల్ కేసులో సిరికొండ మండలం న్యావనంది గ్రామానికి చెందిన బూస జనార్దన్ తో పాటు మరికొందరికి మావోయిస్టులతో సంబంధాలు వారికి పేలుడు పదార్థాలు సరఫరా చేసున్నారనే నేర అభియోగాలు మోపారు. కాని కోర్టు విచారణలో కేవలం పేలుడు పదార్థాల ఆరోపణ మాత్రమే రుజువు కావడంతో పేలుడు పదార్థాల చట్టంలోని సెక్షన్ ప్రకారం పది సంవత్సరాల కఠిన జైలుశిక్షతో పాటు ఐదువేల రూపాయల జరిమానా విదిస్తూ నిజామాబాద్ నాల్గవ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి దారావత్ దుర్గా ప్రసాద్ 2026 సెప్టెంబర్ 28 న తీర్పు వెలువరించిన విషయం విధితమే దీనిని సవాలు చేస్తూ జనార్దన్ హైకోర్టులో అప్పీలు దాఖలు చేయడంతో బెయిలు మంజూరు అయింది. అప్పీలు పరిష్కారం అయ్యే వరకు బెయిలు ఉత్తర్వు అమలులో ఉంటాయి.సెప్టెంబర్ 28 తేదీ నుండి జనార్దన్ జైలులోనే ఉన్నారు.

శ్రీవారిని ఆర్మూర్ కోర్టు న్యాయమూర్తులు



భీమ్‌గల్, బతుకమ్మ : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన లింబాద్రిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని ఆర్మూర్ కోర్టుకు చెందిన న్యాయమూర్తులు దర్శించుకున్నారు. కార్తీక మాస బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆర్మూర్ సీనియర్ సివిల్ న్యాయమూర్తి శ్రీదేవి, అడిషనల్ జూనియర్ సివిల్ న్యాయమూర్తి భవ్యశ్రీ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు న్యాయమూర్తులకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం కల్పించారు. అనంతరం న్యాయమూర్తులు మాట్లాడుతూ లింబాద్రిగుట్ట శ్రీలక్ష్మీ నరసింహ స్వామివారిని దర్శించుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తు న్నామని తెలిపారు. గత సంవత్సరం కూడా స్వామివారిని దర్శించుకున్నామని గుర్తు చేసుకున్నారు.న్యాయమూర్తుల పర్యటన సందర్భంగా భీంగల్ ఎస్ఐ చిరంజీవి పోలీసు భద్రతా ఏర్పాట్లు నిర్వహించారు.

ముత్యాల సునీల్ కుమార్ కృషితో కోర్టు అభివృద్ధికి నిధులు మంజూరు

డీఎంఎఫ్ నిధులతో కోర్టు ఆవరణలో

నాలుగు అభివృద్ధి పనులకు శ్రీకారం



భీమ్‌గల్, బతుకమ్మ :బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ కృషితో భీమ్ గల్ మండల కేంద్రంలోని కోర్టు ఆవరణ అభివృద్ధికి నిదులు మంజూరు అయ్యాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లెల లక్ష్మణ్ తెలిపారు. జిల్లా ఖనిజ నిధి (డీఎం ఎఫ్) నుంచి రూ.18.45 లక్షలు మంజూరయ్యాయని ఈ మేరకు కలెక్టర్ ఇలాత్రిపాఠి ఈ నెల 4న పరిపాలనా అనుమతులు జారీ చేసినట్లు వెల్లడించారు. మండల పరిషత్ కార్యాలయం సమర్పించిన ప్రతిపాదనల మేరకు కోర్టు ఆవరణలో నాలుగు అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు.ఇందులో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణం, షెడ్ ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం కల్పనకు రూ.5 లక్షలు, మరో షెడ్ నిర్మాణానికి రూ.5 లక్షలు, గ్రావెల్ రోడ్డు, సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.5 లక్షలు, ప్రీకాస్ట్ ప్రహరీ గోడ నిర్మాణానికి రూ.3.45 లక్షలు కేటాయించినట్లు తెలిపారు.మొత్తం రూ.18.45 లక్షలతో చేపట్టనున్న పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ అయినట్లు చెప్పారు. పనుల పురోగతిని అధికారులు పర్యవేక్షించడంతో పాటు ఖర్చుల వివరాలు, పనుల ఫొటోలను డీఎంఎఫ్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నట్లు వివరించారు. భీమ్ గల్ కోర్టు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించడంలో ప్రత్యేక చొరవ చూపిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ముత్యాల సునీల్ కుమార్, పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ లకు ఈ సందర్భంగా మల్లెల లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.